ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 30.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భౌగోళికంగా ఎన్ని సవాళ్ళు ఎదురైనప్పటికీ మన దేశంలో సంస్కరణలు నిరాటంకంగా ముందుకి సాగుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. ప్రతి గ్రామానికి , ప్రతి పౌరుడికి కనెక్టివిటీ కల్పించడం లక్ష్యంగా టెలీ కమ్యూనికేషన్స్ శాఖ పని చేస్తోందని ఆ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సిందియా చెప్పారు.

3. దేశంలో అనేక ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు అలుముకోడంతో జనజీవనం ప్రభావితమైంది.

4. WPL క్రికెట్ లో ఈరోజు వడోదరలో జరిగే మ్యాచ్ లో గుజరాత్ గెయింట్స్, ముంబై ఇండియన్స్ తో తలపడుతుంది.

**PM - ECONOMIC SURVEY:**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సవాళ్ల మధ్య కూడా మన దేశంలో సంస్కరణలు సరైన దారిలో కొనసాగుతున్నాయని ఆర్థిక సర్వే స్పష్టం చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిన్న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే ద్వారా సంస్కరణల ప్రక్రియ స్థిరంగా , స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని వెల్లడవుతోందని ప్రధానమంత్రి సోషల్ మెడియాలో పేర్కొన్నారు. ఈ సర్వే మన ఆర్థిక పునాదుల బలాన్ని పెంచి , వృద్ధి రేటు పెంచి , సమగ్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చేస్తున్న నిరంతర ప్రయత్నాలను ప్రతిబింబిస్తోందని ఆయన తెలిపారు. గత కొన్నేళ్లుగా అమలవుతున్న సంస్కరణలు ఆర్థిక వ్యవస్థను మరింత బలపరిచినట్లే కాకుండా, పెట్టుబడిదారులు, వ్యాపార సంస్థలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని మోదీ పేర్కొన్నారు. సమగ్ర అభివృద్ధి ప్రాముఖ్యతను గురించి ప్రస్తావిస్తూ ఆర్థిక సర్వే నివేదిక , రైతులు, సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు (MSMEలు), యువత ఉపాధి సామాజిక సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ప్రధానమంత్రి అన్నారు. డిజిటల్ సేవల విస్తరణ నుంచి స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించడం, భారీ స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల వరకు ఆర్థిక పరివర్తనకు కీలక ప్రేరక శక్తులుగా

ఎదుగుతున్నాయని తెలిపారు. సర్వేలో సూచించిన రోడ్‌మ్యాప్‌ను ప్రస్తావిస్తూ, తయారీ రంగాన్ని బలోపేతం చేయడం, ఉత్పాదకతను మెరుగుపరచడం, అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు సాగేందుకు ఇది స్పష్టమైన దిశను అందిస్తోందని మోదీ అన్నారు. పరిశ్రమల వృద్ధి, నైపుణ్యాభివృద్ధి సాంకేతిక పురోగతికి మద్దతిచ్చే సంస్కరణలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన మరోసారి పునరుద్ఘాటించారు.

**NSD**

**FINANCE MINISTER-ECONOMIC SURVEY**:

భౌగోళిక రాజకీయ విభజన ఆర్థిక అశాంతితో నిండిన ప్రపంచంలో భారత్ ఒక ఆశా కిరణంగా ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనిశ్చితుల మధ్య కూడా భారత ఆర్థిక వ్యవస్థ బలమైన వృద్ధి గమనాన్ని కొనసాగించిందని వెల్లడైందన్నారు. 2025–26 సంవత్సరానికి తొలి ముందస్తు అంచనాల ప్రకారం వాస్తవ జీడీపీ వృద్ధి రేటు 7.4 శాతంగా ఉందని ఆమె తెలిపారు. ఈ ప్రదర్శనతో వరుసగా నాలుగో ఏడాది కూడా భారత్ ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని మరింత పదిలపరుచుకుందని నిర్మలా సీతారామన్ అన్నారు.

**NSD**

**SHIVRAJ- SURVEY**

ఆర్థిక సర్వే 2025–26 దేశ అభివృద్ధి ప్రయాణం సమగ్రంగా సుస్థిరంగా కొనసాగుతోందని స్పష్టంగా చూపుతోందని వ్యవసాయ రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. న్యూఢిల్లీలోని తన నివాసంలో మీడియాను ఉద్దేశించి మాట్లాడిన చౌహాన్, ఈ సర్వే కేవలం గణాంకాలు ఏకరువు పెట్టడం మాత్రమే కాకుండా, ప్రభుత్వ ప్రయత్నాలు అంకితభావాన్ని ప్రతిబింబించే అద్దంలాంటిదని తెలిపారు. వ్యవసాయం గ్రామీణ రంగమే దేశ వృద్ధికి చోదక శక్తి వంటిదని ఆయన పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల్లో దేశంలో వ్యవసాయ వృద్ధి రేటు 4.4 శాతంగా నమోదైందని మంత్రి వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న వివిధ పథకాలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం అంత్యోదయ సంకల్పాన్ని వికసిత్ భారత్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తోందని ఆయన అన్నారు.

**BYTE- SHIVRAJ SINGH CHOUHAN**

**NSD**

**WB-OBSERVERS**:

ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం పశ్చిమ బెంగాల్ కి చెందిన హోంశాఖ కార్యదర్శి జగదీశ్ ప్రసాద్ మీనా సహా 15 మంది ఐఏఎస్ అధికారులను పరిశీలకులుగా నియమించాలన్న తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను కోరింది. ఆ అధికారుల్లో తొమ్మిది మంది స్థానంలో ప్రత్యామ్నాయ పేర్లను రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఐదు సార్లు కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్ల జాబితాను అందించకపోవడంతో ఎన్నికల కమిషన్ స్వయంగా ఈ అధికారులను ఎంపిక చేసినట్లు తెలిసింది. ఈ ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ మొత్తం 15 మంది ఐఏఎస్ 10 మంది ఐపీఎస్ అధికారులను కేంద్ర పరిశీలకులుగా నియమించింది. వీరిలో జగదీశ్ ప్రసాద్ మీనా తో పాటు ఇద్దరు పోలీస్ కమిషనర్లు కూడా ఉన్నారు.

**NSD**

**RS SCINDIA**:

గ్రామ పంచాయతీలకు కనెక్టివిటీ అందించడంలో టెలికమ్యూనికేషన్ల శాఖ సాధించిన కీలక పురోగతి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను కేంద్ర సమాచార కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నిన్న రాజ్యసభకు తెలియజేశారు. భారత్‌నెట్ మన దేశంలో డిజిటల్ మార్పిడి ప్రక్రియకు వెన్నెముకగా రూపాంతరం చెందిందని ఆయన చెప్పారు. సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... ప్రతి పౌరుడికి, ప్రతి గ్రామానికి ప్రపంచ స్థాయి, వేగవంతమైన విశ్వసనీయ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు . దీనివల్ల విద్య, ఆరోగ్యం, పరిపాలన, వ్యాపారం ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని ఆయన అన్నారు. భారత్ నెట్ ఇక కేవలం కనెక్టివిటీ ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా, గ్రామీణ పట్టణ భారతాన్ని శక్తివంతం చేసే జాతీయ డిజిటల్ మౌలిక సదుపాయంగా మారిందని మంత్రి పేర్కొన్నారు. భారత్‌నెట్ పథకం కింద దేశవ్యాప్తంగా బ్రాడ్‌బ్యాండ్ హైవే నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 1.5 కోట్ల ఫైబర్ టు ద హోమ్ ( FTTH) కనెక్షన్ల లక్ష్యంతో ప్రతి ఇంటికి ఫైబర్ కనెక్టివిటీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

**NSD**

**NITI AAYOG- MARITIME**:

నీతి ఆయోగ్ నిన్న న్యూఢిల్లీలో రాష్ట్రాల సముద్రయాన బోర్డులు , పోర్ట్ ఆపరేటర్లు కేంద్ర మంత్రిత్వ శాఖలతో సంప్రదింపుల సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో ప్రధానేతర పోర్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు సవాళ్లపై విస్తృతంగా చర్చించడంతో పాటు, దేశంలో రేవుల ఆధారిత అభివృద్ధి రూపకల్పనలో వాటి పాత్రను బలోపేతం చేయడానికి అవసరమైన విధాన సంస్థాగత సంస్కరణలను పరిశీలించినట్లు సోషల్ మీడియా పోస్టులో నితి ఆయోగ్ తెలిపింది. చర్చల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి మల్టీమోడల్ కనెక్టివిటీ వ్యూహాత్మక పాత్ర, డిజిటలైజేషన్ ద్వారా కార్యకలాపాల సామర్థ్యాన్ని మెరుగుపరచడంపై, అలాగే నియంత్రణా వ్యవస్థలను ముందుకు తీసుకెళ్లడంపై ప్రధానంగా దృష్టి సారించినట్లు పేర్కొంది. అదే విధంగా, నాన్–మేజర్ పోర్టుల పనితీరు మెరుగుపరచి పోటీతత్వాన్ని పెంపొందించడానికి అవసరమైన పెట్టుబడి పాలన సంస్కరణల అంశాలు కూడా చర్చలో భాగమయ్యాయి.

**NSD**

**BJP- NITIN NABIN GOA**:

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ అధ్యక్షుడు నితిన్ నాబిన్ ఈ రోజు నుంచి గోవాలో రెండు రోజులు పర్యటిస్తారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన పలు సంస్థాగత సమావేశాలకు అధ్యక్షత వహించి, వివిధ నియోజకవర్గాల్లో పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశం కానున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్ష పదవిని స్వీకరించిన తర్వాత పశ్చిమ బెంగాల్ అనంతరం ఆయన గోవా సందర్శిస్తున్నారు.

**NSD**

**AMIT SHAH - WB VISIT**:

కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఈరోజు కోల్ కతా చేరుకుంటారు. రాత్రి కోలకతా విమానాశ్రయం చేరుకునే అమిత్ షా Barrackporeలో రేపు పార్టీ కార్యక్రమంలో పాల్గొంటారు.

**NSD**

**EVE. IMD-WEATHER**:

హర్యానా, చండీగఢ్, ఢిల్లీ పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాల్లో చలిగాలులు వీచే అవకాశముందని భారత వాతావరణ శాఖ ( IMD) అంచనా వేసింది. ఈరోజు బిహార్ , ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా,

రాజస్థాన్, సబ్-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్ పశ్చిమ మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశముంది. దేశంలోని మధ్య ప్రాంతాల్లో వచ్చే రెండు రోజులలో ఉష్ణోగ్రతలు క్రమంగా రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**క్రికెట్ – డబ్ల్యూపీఎల్:**

మహిళల ప్రీమియర్ లీగ్ ( డబ్ల్యూపీఎల్) క్రికెట్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, నిన్న రాత్రి గుజరాత్‌లోని కోటంబి వడోదర అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో యూపీ వారియర్స్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించింది. ఈరోజు  గుజరాత్ జెయింట్స్, ముంబై ఇండియన్స్‌తో వడోదరలోని కోటంబి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో తలపడనుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7.30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**PM - ECONOMIC SURVEY:**

Prime Minister Narendra Modi says, Economic Survey shows that India's fast moving 'Reform Express' is on track despite global challenges. In a social media post, Mr Modi said, Economic Survey, which was presented in Parliament yesterday, showcases how India's Reform Express is moving forward with consistency and purpose. Prime Minister said, the Survey reflects the strength of India's economic foundations and the government's continuous efforts to drive growth, innovation and inclusive development. He emphasised that sustained reforms over the years have helped strengthen the economy and build confidence among investors, businesses and citizens. Mr Modi said, it highlights strong macroeconomic fundamentals, sustained growth momentum and the expanding role of innovation, entrepreneurship and infrastructure in nation-building. Prime Minister said, Economic Survey underscores the importance of inclusive development, with focused attention on farmers, MSMEs, youth employment and social welfare. Mr Modi said, expanding digital services to boosting startup culture and large-scale infrastructure projects are emerging as key drivers of economic transformation. Referring to the roadmap outlined in the Survey, Prime Minister said it provides clear direction for strengthening manufacturing, improving productivity and accelerating India's progress towards becoming a developed nation. Mr Modi reiterated the government's commitment

to reforms that support industrial growth, skill development and technological advancement. He said, the insights shared in the Economic Survey will play an important role in shaping informed policies and boosting confidence in India's economic future. Prime Minister asserted that the government will continue working with determination to maintain growth momentum and build a resilient economy.

**SHIVRAJ- SURVEY**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today said that the Economic Survey 2025-26 clearly shows that country's development journey is inclusive and sustainable. Addressing the media at his residence in New Delhi, Mr Chouhan said that the survey is not merely a compilation of statistics, but a mirror of government's effort and its commitment. He said that agriculture and the rural sector are the engine of the country's growth. The Minister highlighted that the agricultural growth rate in the country over the last 5 years has been 4.4 percent. Mentioning various schemes under the leadership of Prime Minister Narendra Modi, he stated that the Government is carrying forward the pledge of Antyodaya and the resolution of a Viksit Bharat.

**BYTE- SHIVRAJ SINGH CHOUHAN**

**FINANCE MINISTER-ECONOMIC SURVEY**

Finance Minister Nirmala Sitharaman said that India stands as a global bright spot in a world defined by geopolitical fragmentation and economic turbulence. In a social media post, the Finance Minister highlighted that the Economic Survey tabled today mentions that amidst global uncertainties, the Indian economy has maintained robust momentum, with the First Advance Estimates placing real GDP growth at 7.4 percent for 2025-26. She stated that this performance reaffirms India's status as the fastest-growing major economy for the fourth consecutive year. Ms Sitharaman said that India's macroeconomic fundamentals are stronger than ever under the leadership of Prime Minister Narendra Modi. She added that the government has successfully navigated global headwinds to place India on a high-growth trajectory, improving the potential GDP growth to 7 percent.

**WB-OBSERVERS**

The West Bengal government has requested the Election Commission to reconsider its decision to appoint 15 IAS officers, including State Home Secretary Jagdish Prasad Meena, as observers for the upcoming assembly elections in five states. Administrative sources said the state has proposed alternative names for nine of the officers. The Commission had selected the officers on its own after

the state government failed to provide a list of names of the officers despite requesting five times. For the elections, the Commission has appointed 15 IAS and 10 IPS officers as central observers, including Meena and two Police Commissioners.

**RS SCINDIA**

Union Minister for Communications, Jyotiraditya Scindia today informed the Rajya Sabha about the significant progress and future roadmap of the Department of Telecommunications in providing connectivity to Gram Panchayats. He underlined that BharatNet has evolved into the backbone of India's digital transformation. Replying to a question in the House, the Union Minister said the government's vision is to provide world-class, fast, and reliable broadband connectivity to every citizen. He said this will enable transformative change in education, healthcare, governance, business, and employment. He stressed that BharatNet is no longer just a connectivity project but a national digital infrastructure empowering both rural and urban India. The Minister said nationwide Broadband Highway will be built under the BharatNet Scheme. He said fibre connectivity will reach every home with a target of 1.5 Crore Fibre to the Home, FTTH connections under the scheme.

**NITI AAYOG- MARITIME**

NITI Aayog convened a consultative meeting with State Maritime Boards, port operators and Central Ministries in New Delhi yesterday. In a social media post, NITI Aayog informed that the meeting deliberated on the key issues and challenges faced by Non-Major Ports, and explored policy and institutional reforms to strengthen their role in the nation's port-led development framework. It added that the discussions focused on the strategic role of infrastructure development and multimodal connectivity, improving operational efficiency through digitalisation and advancing regulatory. The discussion also included investment and governance reforms essential for enhancing the performance and competitiveness of non-major ports. The discussion highlighted the exchange of perspectives from various stakeholders which provided valuable insights for shaping future policy interventions and strengthening Centre-State collaboration in the maritime sector.

**BJP- NITIN NABIN GOA**

Bharatiya Janata Party (BJP) National President Nitin Nabin will be on a two-day visit to Goa beginning today. During his visit, he will chair several organisational meetings and interact with party's booth level workers in different constituencies. The party president's visit will play a crucial role in further strengthening the BJP's booth-level organization in Goa. This is his second visit after West Bengal since assuming the office of BJP National President.

**EVE. IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast cold waves in parts of Haryana, Chandigarh, Delhi and Punjab tomorrow. According to IMD, dense fog-like conditions are expected at isolated places over Bihar, Chhattisgarh, Himachal Pradesh, Odisha, Rajasthan, Sub Himalayan West Bengal, Sikkim, Uttarakhand, Uttar Pradesh and West Madhya Pradesh tomorrow. The weather agency has said that there will be a gradual fall of temperature by two to three degree celsius during the next 2 days in central parts of the country.

**CRICKET - WPL**

In the Women's Premier League (WPL) Cricket, riding on the strong opening partnership of 108 runs by skipper Smriti Mandhana and Grace Harris, Royal Challengers Bengaluru defeated UP Warriors by 8 wickets at Vadodara International Cricket Stadium in Kotambi, Gujarat last night. Today, Gujarat Giants will take on Mumbai Indians at Vadodara International Cricket Stadium in Kotambi, Gujarat. The match will start at 7.30 PM.